**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**      **తేది : 18.3.2019**
**గౌరవ ముఖ్యమంత్రి,**      **విజయవాడ.**
**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,**
**అమరావతి.**

ఈ రోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు, రాష్ట్ర ముఖ్యమంత్రికి పంపిన లేఖను ప్రచురణార్ధం పంపుతున్నాము. – **జె.ప్రభాకర్**

**విషయం:** **విశాఖ ఏజెన్సీ పెదబయలు మండలం పెదకోడాపల్లి పోలీసు కాల్పులపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని, మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని కోరుతూ...**

**ఆర్యా !**

విశాఖ ఏజెన్సీ పెదబయలు మండలం పెదకోడాపల్లిలో కూంబింగ్‌లో అమాయక గిరిజనులపై పోలీసులు కాల్పులు జరిపి ఎన్‌కౌంటర్ చేశారు. ఇది తీవ్రమైన నేరం. ఈ ఘటనపై సిటింగ్ జడ్జితో విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఒక్కొక్క మృతుల కుటుంబానికి కోటి రూపాయలు చొప్పున పరిహారం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ(ఎం) పార్టీ డిమాండ్ చేస్తున్నది.

పెదకోడాపల్లికి చెందిన బట్టి భూషణం (52), సీదరి దమంధర్ (32) తమ పంటలు రక్షణ కోసం నిన్న రాత్రి కాపలా కాసేందుకు వెళ్ళారు. అడవిపందులు, ఇతర జంతువుల నుండి తమ పంటలను కాపాడుకోవడం కోసం నాటు తుపాకులతో పహారా కాయడం వారి అలవాటు. అర్థరాత్రి సమయంలో తిరిగి వస్తుండగా పోలీసులు అన్యాయంగా ఎన్‌కౌంటర్ చేసి ఈ అమాయక గిరిజనులను కాల్చిచంపారు. ఏజెన్సీలో అమాయక గిరిజనులను మావోయిస్టులని పోలీసులు నిత్యం వేధిస్తున్నారు. విచారణల పేరుతో పోలీస్‌స్టేషన్లకు పిలిచి భయభ్రాంతులకు గురిచేస్తున్న సందర్భాలు కూడా కోకొల్లలుగా వున్నాయి. ఏజెన్సీలో పండగలు ప్రారంభమవుతున్న సమయంలో వారు సాంప్రదాయ ఆయుధాలతో వేటసాగిస్తుంటారు. ఇలాంటి సమయంలో గిరిజన ప్రజలను కాల్చి చంపడం తీవ్రమైన నేరం. దీనివల్ల గిరిజనుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. కాల్పులపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండడానికి ఇది అవసరం. మృతుల కుటుంబాలకి కోటి రూపాయలు, ప్రభుత్వం ఉద్యోగం కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేస్తోంది.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి